# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



మంగళవారం 19
మార్చి ,2024,పేజీలు 09


## సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పని చెయ్యాలి

### - జిల్లా పాలనాధికారి రాజర్షిషా

**ఆదిలాబాదు బ్యూరో,మార్చి18,సూర్య మేజర్ న్యూస్**

ఐసిడిఎస్.ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలలో ఫోషన్ పక్వాడ (పోషణ పక్షం) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని అన్నారు.పెరటి తోటలో అనుబంధ పౌష్టిక ఆహారంపై గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించాలని గర్భిణీలు బాలింతలు చిన్నారులలో పౌష్టికాహారలోపం అధిగమించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అంగన్ వాడి కేంద్రాలలో పోషణ్ పక్వాడ (పోషణ పక్షం) నిర్వహించాలని జిల్లా పాలనాధికారి తెలిపారు.పోషణ పక్షం కార్యక్రమం పై సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరములో జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి లతో కలసి మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. తరువాయి...5లో



## పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### - కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ మార్చి 18, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలో పదో తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు పరీక్షలకు సర్వం సిద్ధం చేశారు. పరీక్షలు 18వ తేదీ నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఉదయం 9:30 నుండి 12:30 వరకు జరగనుండగా నిమిషం నిబంధన ఎత్తివేసి ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు సైతం పరీక్షలకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని ఇప్పటికే ఈ విషయమై రాష్ట్ర సెకండరీ విద్యాశాఖ కఠినమైన రీతిలో ఆదేశాలు జారీ చేయడం జరిగిందని జిల్లా అధికారి రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా 8,923 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనుండగా అందులో బాలురు 4,309, బాలికలు 4,613 మంది, జిల్లావ్యాప్తంగా మొత్తం 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పరీక్ష కేంద్రాలు 37, ప్రైవేట్ పరీక్ష కేంద్రాలు 10, పరీక్షల నిర్వహణ కోసం 493 మంది సిబ్బంది నియమించగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 3, రూట్ ఆఫీసర్లు 5, సహాయ రూట్ అధికారులు 5 లు పరీక్ష కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి తెలిపారు.పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్ష కేంద్రాల పరిసరాలలో ఉన్న జిరాక్స్ సెంటర్ల మూసివేతకు ఆదేశాలు జారీ చేసి, పరీక్ష సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. తమ పిల్లలు మొదటిసారి బోర్డ్ ఎగ్జామ్స్ రాస్తున్నారని పరీక్షలకు చదువుకునే సిద్ధమయ్యారని పరీక్షలు రాస్తున్న విద్యార్థులు అందరూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.



### పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలందించిన కలెక్టర్

పదవ తరగతి వార్షిక పరీక్షలను ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా పగడ్బందీగా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం పట్టణంలోని రాంనగర్ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్ష కేంద్రం లోని సిసి కెమెరాల పనితీరును పరిశీలించిన అనంతరం కలెక్టర్ పరీక్షా కేంద్రంలోనికి వెళ్లి పరీక్షల నిర్వహణ సరళని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్ష కేంద్రం ముందు భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాత లోనికి పంపాలని, సెల్ ఫోన్, స్మార్ట్ వాచ్ లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించవద్దని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ నెట్వర్క్ ద్వారా జరిగే ప్రచార వివరాలు అందించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,మార్చి18, సూర్య మేజర్ న్యూస్ :**

లోక్సభ ఎన్నికలు-2024లో భాగంగా జిల్లా పరిధిలో వివిధ రాజకీయ పార్టీలు, ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులకు సంబంధించి మొబైల్ నెట్వర్కో బల్క్ ఎస్.ఎం.ఎస్.లు, వాయిస్ కాల్స్ / మెసేజ్ల ద్వారా చేసే పూర్తి ప్రచార వివరాలను అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి వివిధ మొబైల్ నెట్వర్క్ ప్రతినిధులతో ప్రచార సంబంధిత అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికలు-2024 కార్యచరణ విడుదల అయిన నేపథ్యంలో రాజకీయ పార్టీలు, ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు చేసే ప్రచార కార్యక్రమాలలో భాగంగా వినియోగించే బల్క్ ఎస్.ఎం.ఎస్.లు,వాయిస్ కాల్స్/మెసేజ్ల కొరకు ఆయా మొబైల్ నెట్వర్క్లను సంప్రదించినప్పుడు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ కార్యాలయంలో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, నెట్వర్క్ పరిధిలో జరిగే ప్రచార సంబంధిత పూర్తి వివరాలతో ఎప్పటికప్పుడు నివేదిక అందించాలని తెలిపారు. అనుమతి కొరకు ఎం.సి.ఎం.సి.కి వచ్చిన దరఖాస్తులను అధికారులు పూర్తిగా పరిశీలించాలని, వివరాలు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి ఉన్నట్లయితే అనుమతి జారీ చేయాలని తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా బల్క్ ఎస్.ఎం.ఎస్., వాయిస్ కాల్స్ / మెసేజ్ల ద్వారా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రచారం నిర్వహించినట్లయితే వాటిని నిబంధనల ప్రకారం లెక్కించి వివరాలను ఎన్నికల ఖర్చుల పరిశీలకులకు అందించాలని తెలిపారు. పోలింగ్ రోజుకు 72 గంటల ముందు నుండి ఎలాంటి అనుమతులు జారీ చేయకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, వివిధ మొబైల్ నెట్వర్క్ ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఆసిఫాబాద్ పట్టణంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 18 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమైన నేపథ్యంలో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ ఆసిఫాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత బాలికల పాఠశాల పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి పరీక్ష కేంద్ర అధికారులు,సిబ్బందికి తగు జాగ్రత్తలు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత పరీక్షల పర్యవేక్షణ అధికారికి, పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లావ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉన్నట్లు, 144 సెక్షన్ అమలులో ఉందని అన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం 19 మార్చి 2024

## కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ సిబ్బందికి గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణ

**ఆసిఫాబాద్ ప్రతినిధి 18 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ సిబ్బందికి వారం రోజులపాటు గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బంది శారీరిక దారుఢ్యం కోసం, మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా కోసం ఈ ట్రైనింగ్ ఎంతో ఉపయోగపడుతుందని ఎస్పీ అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలు మరియు మెలకువలు నేర్చుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.



పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు , చెక్ పోస్ట్ ల వద్ద డ్యూటీలు, వాహనాల ముమ్మర తనిఖీ, ఇతర పోలీస్



సంబంధిత విధుల నిర్వహణకు ఈ శిక్షణ ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఆర్.ఐ అడ్మిన్ పెద్దన్న, ఆసిఫాబాద్ సిఐ సతీష్, ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీకి కావలసిన సదుపాయాల కొరకు రాష్ట్ర శాఖకు వినతి

**మంచిర్యాల టౌన్,మార్చి 18,సూర్య మేజర్ న్యూస్:**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యాలయంలో మంచిర్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి కె.మదన్ మోహన్ రావును, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కోటి రెడ్డిని సోమవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల నూతనంగా ఎన్నికైన మంచిర్యాల జిల్లా శాఖ కార్యవర్గ సభ్యుల ఎన్నిక ప్రక్రియ వివరాలను,ఎన్నికైన కార్యవర్గ సభ్యుల మొదటి సమావేశ తీర్మాణాల కాపీలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా శాఖకు కావలిసిన సదుపాయాలు,అవసరాల గురించి రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి మదన్ మోహన్ తో చర్చించడం జరిగిందని అన్నారు.గతంలో రాష్ట్ర శాఖని కోరిన ఇ-రక్త్ కోష్ (కేంద్రీకృత బ్లడ్ బ్యాంక్ మేనేజ్మెంట్ సిస్టమ్) సాఫ్ట్ వేర్ కు కావలిసిన బడ్జెట్ అందించాలని కోరటం జరిగింది.దీనికి రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి కె.మదన్ మోహన్ రావు అతిత్వరలో ఇ-రక్త్ కోష్ కి కావలిసిన 3 లక్షల బడ్జెట్



విడుదల చేయటానికి అంగీకరించారని నూతన కార్యవర్గ సభ్యులు మరింత ఉత్సాహంగా పనిచేసి మరిన్ని సేవలు అందించాలని కోరటం జరిగిందని అన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మార్వో రాజ్ మోహన్

**తలమడుగు,మార్చి18,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా వ్యాప్తంగా సోమవారం రోజు నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి అందులో భాగంగా తలమడుగు మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అదేవిధంగా బరంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సోమవారం రోజు మండల తాసిల్దార్ రాజమోహన్ ఎస్సై ధనశ్రీ సందర్శించడం జరిగింది.



## కొప్పుల ఈశ్వర్ను పెద్దపల్లి ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించా

**బెల్లంపల్లి టౌన్,మార్చి18 సూర్య మేజర్ న్యూస్**

పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. సోమవారం మధ్యాహ్నం బెల్లంపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పెద్దపెల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలు ఐక్యంగా ఉండి కొప్పుల ఈశ్వర్ గెలుపు నకు కృషి చేయాలన్నారు. తెలంగాణకు నిధులు రావాలంటే బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించాలన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకునే బాధ్యత ప్రజలపై ఉంటుందని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.



## ఖానాపూర్లో 23న కామదహనం, 24న హోళీ

**ఖానాపూర్ ,మార్చి18,సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణంలోని హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హోలీ పండుగ తేదీలను పురోహితుల సూచనల మేరకు ఉత్సవ సమితి సభ్యులు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పురోహితుల సూచనల మేరకు హోలీ పండుగ తేదీలను ప్రకటించామని వచ్చే శనివారం కామ దహనము, ఆదివారం హోలీ పండుగను జరుపుకోవాలని అన్నారు. పట్టణంలో హోలీ పండుగను అందరం కలిసికట్టుగా ఘనంగా జరుపుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్ , కౌన్సిలర్ కిషోర్ నాయక్ , హిందూ ఉత్సవ కమిటీ వ్యవస్థాప అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు , హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంత్ర రాజు సురేష్ , హిందూ కమిటీ ఉపాధ్యక్షులు శెట్టి శ్యామ్,ప్రచార కార్యదర్శి శ్రీనివాస కృష్ణ స్వామి , విడిసి పెద్దలు బిసి రాజన్న , సతీష్ రావు దేశ్ పాండే,కమిటీ సభ్యులు బీసీ రమేష్,గోరికర్ రాజు,తోట హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై శిక్షణ

**శ్రీరాంపూర్, మార్చ్ 18, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై శిక్షణ నిరుద్యోగ యువతీ యువకులకు ఇవ్వడం జరుగుతుంది. కావున నిరుద్యోగ యువతీ యువకులు ఈ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనదని సింగరేణి యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపినారు. ఇందులో సింగరేణి ప్రాంత యువతీ యువకులు ఈ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ శిబిరానికి అర్హులు. వృత్తి శిక్షణ కోర్సులు కాస్మటాలజీ, డ్రోన్ టెక్నాలజీ, సోలార్ టెక్నీషియన్, సెల్ఫోన్ టెక్నీషియన్, టూ వీలర్ మెకానిక్, ఆర్క్ అండ్ గ్యాస్, వెల్డింగ్, కంప్యూటర్ అండ్ డిటిపి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ తదితరుల కోర్సులపై శిక్షణ ఉంటుంది అని అన్నారు. అర్హతలు వీటికి కాస్మటాలజీ కోర్సుకు ఎస్ఎస్సి లేదా, ఎటువంటి విద్యార్హతలు లేకపోయినా, ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లమా, సంబంధిత,ఐటిఐ సంబంధిత, పదవ తరగతి ఉండాలి. ఒక్కొక్క బ్యాచ్ కు 20 మంది ఆసక్తిగల యువతీ యువకులు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అలాగే శ్రీరాంపూర్ ఏరియా అభ్యర్థులు శ్రీరాంపూర్లోని వృత్తి శిక్షణ కేంద్రంలో సంబంధిత అఫ్లికేషన్ అందజేయగలరు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సింగరేణి యాజమాన్యం కోరడమైనది.

## గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలి - డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు

**నిర్మల్ మార్చి 18, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల నియోజకవర్గంలో గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని కేఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో నిర్మల్ నియోజకవర్గ మండలాల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామంలో ఇంటింటికి వివరించాలని సూచించారు గ్రామ, మండల, పట్టణంలోని వార్డు కమిటీలను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉండాలని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.



# ఎన్నికల సంఘం నిర్ణయించిన నిబంధనలను పలు సూచనలను పాటించాలి

## - ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్






**నిర్మల్ మార్చి 18, సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల సంఘం నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎం.సి.సి, సర్వేలెన్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలెన్సు బృందాలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి, సర్వేలెన్స్ బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకునే రాజకీయ పార్టీలకు, నాయకులకు, అభ్యర్థులకు సంబంధించి వాహనాలు, ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు అనుమతులు అందించాలని సూచించారు. సి-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను 100 నిమిషాల లోపు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ తదితర పబ్లిక్ ప్లేస్ లలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు. కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ పేరు, ఫోన్ నెంబర్, అలాగే పబ్లిషర్ పేరు, వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని, ఈ అంశాన్నిఅన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాటించాల్సి ఉంటుందని తెలియపర్చాలని సూచించారు. చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షున్నంగా పరిశీలించాలని మద్యం అలాగే 50 వేల కంటే ఎక్కువ నగదును తరలిస్తే ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, దీనిని పరిగణలోకి తీసుకొని ఎన్నికల నిర్వహణకు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్.డి.ఓ రత్న కళ్యాణి, జడ్పి సీఈఓ గోవింద్, డీఈఓ రవీందర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కూచిపూడి కళాకారుల ప్రతిభ

## - తెలుగువారి గొప్ప నృత్య సంపద కూచిపూడి
## - నాట్య గురువు అన్నం కల్పన శిష్య బృందానికి అవార్డుతో సత్కారం సన్మానం




**మంచిర్యాల,మార్చి18,సూర్య మేజర్ న్యూస్ :**

భారతీయ శాస్త్రీయ సంప్రదాయ నృత్యాలన్నీ దేవుళ్లను ఆరాధిస్తూ కొనసాగుతాయి. అందుకే ఆయా అంశాలకు కళాకారులు పలికించే భావాల్లో ఆ భగవంతున్ని సాక్షాత్కరిస్తాడని వక్తలన్నారు. విజయమాధవి సేవా సంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో మహా శివరాత్రి పురస్కరించుకొని నేషనల్ లెవెల్ కూచిపూడి నృత్యం ఫెస్టివల్‌ను హైదరాబాద్ భాస్కర ఆడిటోరియం బిర్లా సైన్స్ సెంటర్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు చక్కటి అంశాలను ప్రదర్శించి ప్రేక్షకులను మెప్పించారు. భారతీయ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివిధ రాష్ట్రాలకు చెందిన నాట్యగురువులు హాజరయ్యారు.. ఈ నాట్యోత్సవంలో మంచిర్యాల జిల్లా నుండి శ్రీ నందిని నృత్యాలయం ఫౌండర్, గురువు, నేషనల్ లెవెల్ డా. ఏపీజే అబ్దుల్ కలాం ఎక్స్ లెన్స్ అవార్డు గ్రహీత, నాట్య విభూషణి అన్నం కల్పన శిష్య బృందం హర్షిత, మనస్వి, నికిత, ఆరాధ్య, సాధిక, అలోఖి, శ్రీనిక, జ్ఞాపిక, సృష్టి, చైత్ర, వినుజ, దీపాలి, తనుజ, అమర్త్య, కూచిపూడి నాట్య ప్రదర్శనలు చేశారు. వారి ప్రతిభను గుర్తించి."నంది అవార్డు" ను ప్రధానం చెసారు.. అనంతరం గురువు అన్నం కల్పన ను "శివ నంది అవార్డ్"తో ఘనంగా సన్మానించారు.

# బస్సు సేవలు మరింత మెరుగుపరచాలని వినతి

**నిర్మల్ మార్చి 18, సూర్య మేజర్ న్యూస్**



మామడ మండలం పొనకల్ గ్రామానికి అదనపు బస్సు సేవలుఇవ్వాలి ట్రిప్పులు పెంచాలని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డికి వినతిపత్రం అందజేసారు. నిర్మల్ డిపో నుండి కమల్కోట్ గ్రామానికి నడుపుతున్న బస్సు ట్రిప్పులు పెంచినట్లయితే పొనకల్ గ్రామస్తులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. స్పందించిన డిపో మేనేజర్ మరో రెండు ట్రిప్పులు పెంచుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్లు

**బెల్లంపల్లి టౌన్, మార్చి 18 సూర్య మేజర్ న్యూస్**



పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కోసం ఉచిత ఆటో ప్రయాణం, ఏర్పాటుచేసిన యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్, సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు రాస్తున్న వివిధ సెంటర్లలోని విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్స్ సెంటర్లలో దించుటకు వస్తున్న వారి తల్లిదండ్రులకు బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత ఆటో సర్వీసులు ప్రారంభించిన, యూనియన్ లీడర్ ఈ యొక్క కార్యక్రమంలో బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని చేపట్టం గత సంవత్సరంలో కూడా ఉచిత ఆటో సర్వీస్ని అందించాం. అదేవిధంగా ఈ సంవత్సరంలో కూడా ఆటో సర్వీస్ను ప్రారంభించాం. ఈ అవకాశాన్ని పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని, బెల్లంపల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రామ్ కుమార్ కమిటీ సభ్యులు ఆటో డ్రైవర్లు తెలియజేశారు. విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం వల్ల ఆటో డ్రైవర్లకు నష్టం జరిగిన కూడా, విద్యార్థుల పట్ల ఆటో డ్రైవర్లు ప్రతి సంవత్సరం ఉచిత ప్రయాణాలు ఎగ్జామ్ సెంటర్ ల వరకు ఏర్పాట్లు చేస్తున్నారని, వారికి మా తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల విషయంలో ఏదో ఒక మంచి నిర్ణయం తీసుకోవాలని వాళ్ళ ఉపాధి పెరిగేటట్లు వాళ్లకు ఆర్థిక సాయం చేయాలని, ఆటో ఇన్సూరెన్స్ పేపర్స్ అలాగే నెలకు పదివేల రూపాయలు ఆటో డ్రైవర్లకు ఇవ్వాలని ప్రజలు అంటున్నారు. ఉచిత ఆటో సర్వీస్ స్టిక్కర్లు ఉన్న ఆటోలు మాత్రమే ఫ్రీ సర్వీసులో అందుబాటులో ఉంటాయి, ఉదయం 8 గంటల నుండి కాంటా చౌరస్తా నుండి ప్రారంభమై సుభాష్ నగర్ కన్నాల బస్తి కాల్ టెక్స్ ఫ్లై ఓవర్ దగ్గరలో అందుబాటులో ఉంటాయి, అని యూనియన్ లీడర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ లీడర్స్ ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గేట్ జాతీయ అర్హతను సాధించిన అనంతపేట వాసి

**నిర్మల్ మార్చి 18, సూర్య మేజర్ న్యూస్**



గేట్ జాతీయ స్థాయి అర్హత పరీక్షల్లో నిర్మల్ అనంతపేట్ నివాసి అయిన మాదస్తు రాజేశ్వర్ అర్హత సాధించారు. జంతుశాస్త్రంలో పరీక్ష రాసి లైఫ్ సైన్స్‌లో తన ప్రతిభను చాటారు. సోమవారం కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు రాజేశ్వర్ ను అభినందించారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 19 మార్చి 2024

# మాలై పన్నీర్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**గుడిహత్నూర్: మార్చి18 మేజర్ సూర్య న్యూస్**

మండల కేంద్రంలో శివరాజ్ నవదుర్గ స్వయం సహాయక గ్రూపు సభ్యులు వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అకీరా మిల్క్ పనీర్ తయారు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే అనీల్ జాదవ్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత గొప్పగా ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడం గొప్పవిషయం అని స్వేచ్ఛమైన పన్నీరు ఇక్కడ లభిస్తుందని చుట్టుపక్కల మండలాల వ్యాపారస్తులు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ ముండే సంజీవ్, గుడిహత్నూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గన్నోజి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఆడేశీల ,మాజీ సర్పంచులు తిరుమల్, గౌడ్ రవి నాయక్,నాయకులు గోవర్ధన్ రెడ్డి రమేష్ జాదవ్ శైలేందర్, దోమకొండ సుధాకర్, నీలకంటప్ప, మాధవ్, బి ఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ బార్ అసోసియేషన్ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం



**నిర్మల్ మార్చి 18, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ బార్ అసోసియేషన్ ఎన్నికలకు సోమవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఎన్నికల అధికారులు షేర్ నరేందర్, కొమ్మోజి రమణ స్వీకరించారు. అధ్యక్ష పదవికి 1 నామినేషన్, ప్రధాన కార్యదర్శి పదవికి 2, ఉపాధ్యక్ష పదవికి 1, ట్రెజరీ పోస్టుకు 1, జాయింట్ సెక్రటరీ పోస్టుకు 1, గేమ్స్ అండ్ కల్చరల్ పోస్టుకు 1, లైబ్రరీ పోస్టుకి 1 చొప్పున మొత్తం 8 నామినేషన్లు వచ్చాయని తెలిపారు.

## ప్రశాంతంగా ప్రారంభమయిన పది పరీక్షలు

### - విద్యార్థులకు జ్యూస్ పంపిణీ చేసిన నాయకులు

**పెంచికల్ పేట్ ,మార్చి18,సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్ పేట్ మండలకేంద్రంలో సోమవారం రోజు పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు జాగృతి మండల కన్వీనర్ నగునూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలోజ్యుస్ పంపిణీ కార్యక్రమన్ని



నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పెంచికల్ పేట్ తాసిల్దార్ వెంకటేశ్వర్లు విద్యార్థులకు. జ్యూస్ పంపిణీ చేయడంజరిగింది. ఆయన మాట్లాడుతూ. పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా రాయాలని భవిష్యత్తులో అమ్మా నాన్నకు మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు వారిని అభినదించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఆర్ఐ. గోపాల్ ఉపాధ్యాయులు. కోఆప్షన్ సాజిత్. నాయకులు చౌదరి తిరుపతి కైరాత్ యువకులు నరేష్ రాకేష్ కొండయ్య అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జైపూర్ ఏసీపీని కలిసిన ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి

**శ్రీరాంపూర్, మార్చ్ 18, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి గనులు విభాగాలలో జరుగుతున్న దొంగతనాలపై కూలంకషంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపి గారు మాట్లాడుతూ రాబోవు కాలంలో ఏటువంటి దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన, అన్ని కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సిఐ మోహన్ , ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్ పాల్గొన్నారు.




## నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి



**నిర్మల్ మార్చి 18, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. మామడ మండలం పొనకల్ గ్రామంలో రెడ్డి సంఘం భవన నిర్మాణానికి రూ. 5 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు జిల్లా కేంద్రంలోని శ్రీహరి రావు క్యాంపు కార్యలయంలో ఆయనను సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సంఘ భవనానికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. డీసీసీ అధ్యక్షుడిని కలిసిన పోన్కల్ వీడీసీ సభ్యులు నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావును సోమవారం పోన్కల్ వీడీసీ సభ్యులు స్థానిక భాగ్యనగర్ కాలనీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ పోన్కల్ నాగదేవత ఆలయం, హనుమాన్,గంగామాత ఆలయాల నిర్మాణానికి త్వరగా అనుమతులు ఇప్పించాలని వీడీసీ తరఫున వినతి పత్రం అందించారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## పోలింగ్ బూత్‌లను సందర్శించిన పంచాయతీ అధికారి చంద్రశేఖర్

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్:**

వచ్చే పార్లమెంట్ ఎన్నికల కోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఖానాపూర్ పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలు, బూత్ లను మండల పరిషత్ పంచాయతి అధికారి చంద్రశేఖర్ సోమవారం సందర్శించారు . పట్టణంలో గల పోలింగ్ బూతులన్నీ క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడి వసతుల్ని వివరాలను సేకరించారు. ఎన్నికలు పగడ్బందీగా జరిగేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీఈ ఓ చంద్రశేఖర్ అన్నారు. ఆయన వెంట పలువురు పాల్గొన్నారు.



## ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పార్టీల గుర్తులను తొలగించిన ఎంపీడీవో సురేష్



**సోన్,మార్చి18,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని ఆయా గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గోడలపై రాసిన పార్టీల రాతలను, గుర్తులను, వాల్ పోస్టర్లను సోమవారం ఎంపీడీవో సురేష్ తొలగించి వేయించారు. లోక్ సభ ఎన్నికల కోడు అమలులోకి రావడంతో మండలంలోని ఆయా గ్రామాలలో గోడలపై, పార్టీలకు సంబంధించిన ఎలాంటి పోస్టర్లు, గోడలపై రాసిన రాతలు ఉండకుండా తీసి వేయాలని, గ్రామాల పంచాయతీ సెక్రటరీలకు సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున లోకల్ వెల్మల్, లెఫ్ట్ పోచంపాడు, పాక్ పట్ల గ్రామాలలో పార్టీలకి సంబంధించిన రాతలు, పోస్టర్లను అతికించకుండా చూడాలని, అలాగే తొలగించాలని ఎంపీడీవో సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్ పట్ల పంచాయతీ సెక్రెటరీ సంధ్య, గ్రామపంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.

## ఎంపీఓపై దాడిని ఖండిస్తూ నిరసన

**బెజ్జూర్,మార్చి 18బీ సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సోమవారం అధికారులు,సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండల ఎంపిఓపై ఎంపిపి చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎంపీఓ రమేష్ రెడ్డి తెలిపారు. అధికారిపై దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఇట్టి నిరసన కార్యక్రమంలో టిపిఎస్ఎఫ్ మండల గౌరవ అధ్యక్షుడు రాములు,కమిటీ సభ్యులు తుకారాం,మారుతి,వెంకటేష్,విజయ్,వైకుంఠం,భాగ్య లక్ష్మి,వెంకట్ రావు పాల్గొన్నారు.



# సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పని చెయ్యాలి

**- జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

( మొదటి పేజీ తరువాయి )



ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ పోషణ పక్షం అన్ని అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలని అన్నారు. చిరుధాన్యాల ఉపయోగము,ప్రాధాన్యత గురించి మార్చి 23 వరకు



గ్రామస్థాయిలో అంగన్ వాడి కేంద్రాల ద్వారా అవగాహన కలిగించాలని వచ్చే బుధవారం విలేజ్ హెల్త్ శానిటేషన్, న్యూట్రిషన్ డే సందర్భముగా అన్ని అంగన్ వాడి కేంద్రంలో లైన్ డిపార్ట్మెంట్ వారిని పిలిచి వంటకాల ప్రదర్శన రక్తహీనత, తదితర అంశం పై నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించాలని , దీనికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, హెల్త్ ఎడ్యుకేషన్ సివిల్ సప్లై డి ఆర్ డి ఎ పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సద్గురు చైతన్య రామగిరి మహారాజ్ ఆశ్రమన్ని సందర్శించిన ఎమ్మెల్యే అనిల్ యాదవ్



**నేరడిగొండ,మార్చ్ 18,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని లక్మంపూర్ గ్రామంలో ఉన్న శ్రీ సద్గురు చైతన్య రామగిరి మహారాజ్ ఆశ్రమన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని రామగిరి మహారాజ్ భక్తులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు వీరితో పాటు మండల బి ఆర్ ఎస్ నాయకులు ఎంపీపీ రాథోడ్ సహజం మాజీ పిఎసిఎస్ చైర్మన్ నానక్ సింగ్ భూమారెడ్డి గంగారెడ్డి పి నారాయణ రెడ్డి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధన అమలు

**నేరడిగొండ ,మార్చ్ 18,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఆరెపల్లి గ్రామంలో వివిధ పార్టీలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఫ్లెక్సీలను ఎన్నికల నిబంధనలో భాగంగా వాటిని తొలగించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
# గ్లోబల్ రీసైక్లింగ్ దినోత్సవం

**కాగజ్నగర్ టౌన్,18 మార్చి ,సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం స్థానిక సిర్పూర్ పేపర్ మిల్ మరియు సెంటర్ పర్ ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో గ్లోబల్ రీసైక్లింగ్ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సిర్పూర్ పేపర్ మిల్ సిఎస్ఆర్ ముఖ్య అధికారిణి రీనా బిల్వాల్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్లాస్టిక్ వస్తువుల వలన పర్యావరణానికి ఎంతో విఘాతం కలుగుతుందని కాబట్టి మనం వాడిన ప్రతి వస్తువును రీసైక్లింగ్ చేయడం ద్వారా వాటిని పునర్వినియోగం చేయవచ్చని దీని ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు సహజ వనరులను భవిష్యత్ తరాలకు అందించవచ్చని వివరించారు.అనంతరం సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ సంస్థ మేనేజర్ సుందరం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని సృష్టించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనరసింహం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ రాజు అధ్యాపకులు జనార్ధన్, రాజేశ్వర్, శారద ,కృష్ణవేణి, దేవేందర్ పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రారంభం



**బెజ్జూర్,మార్చి 18, సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా విద్యార్థులు ఉదయం 9 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు.మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాలు నిర్వహించగా కేజీబీవీలో 119 మంది విద్యార్థులకు గాను మొత్తం మంది, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 143 మంది గాను మొత్తం మంది పరీక్షలకు హాజరైనట్లు ఆయా పరీక్షా కేంద్రాల సిఎస్ లు నానాజీ,తులసీరామ్ తెలిపారు.మొదటి రోజు ప్రశాంతంగా విద్యార్థులు పరీక్షలు రాసినట్లు వారు తెలిపారు.ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించడానికి పోలీసు శాఖ వారు,ఆరోగ్యశాఖ సిబ్బంది అందుబాటులో ఉన్నారు.

## పూలాజీ బాబా చూపిన
# మార్గంలో అందరు నడవాలి

**వాంకిడి, మార్చి 18,సూర్య మేజర్ న్యూస్,**

పరమహంస సద్గురు పూలాజీ బాబా చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరు నడవాలని ఎంపిటీసీ హెచ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని ఖమాన గ్రామంలో పూలాజీ బాబా ధ్యాన కేంద్రం వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పాట్నాపూర్ ముఖ్య సంస్థాన్ నాయకులు బాబా ప్రవచనాలను వినిపించారు. చెడు వ్యవసానల నుంచి దూరం కావాలంటే బాబా చూపిన ధ్యాన మార్గం వల్ల సాధ్య పడుతుందని వివరించారు. ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మికతతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెందుర్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



## పేపర్ మిల్లు యజమాన్యం అక్రమంగా నిర్మించిన అడ్డుగోడలను తొలగించడం శుభపరిణామం

**- సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు**



**కాగజ్ నగర్ , 18 మార్చి ,సూర్య మేజర్ న్యూస్:**

సోమవారం తెల్లవారుజామున మున్సిపల్ ఆధ్వర్యంలో గతంలో సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం అక్రమంగా నిర్మించిన అడ్డుగోడలను తొలగించడం శుభ పరిణామం అని సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు అన్నారు.ఉదయం గోడలను తొలగిస్తున్న ప్రాంతాన్ని ఆయన పరిశీలించి మున్సిపల్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు.రైల్వే స్టేషన్కు రవాణా సౌకర్యం లేకపోవడంతో అడ్డుగోడలను తొలగించాల్సి వచ్చిందని, మాస్టర్ ప్లాన్, మునిసిపల్ చట్టాలకు,నిబంధనలకు విరుద్ధంగా గతంలో ఎస్పీఎం యాజమాన్యం అక్రమంగా అడ్డుగోడలను నిర్మించిందని ఆయన పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే నీ సన్మానించిన నాయకులు



**కడెం,మార్చి 17, సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జునీ లింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అందించే ఆరు గ్యారంటీలని కార్యకర్తలు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మునుకు రాజేందర్ రెడ్డి, మాదాసు రాజేశ్వర్ , కసుల భూమన్న ,వాహాబ్ దేవా రెడ్డి, నారాయణ ,దుర్గం రాజేష్ రాజేశ్వర్ కొత్తూరు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

**వాంకిడి, మార్చ్ 18,సూర్య మేజర్ న్యూస్,**

మండలంలోని ఖమాన గ్రామంలో సోమవారం పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని 450 పశువులకు టీకాలు వేసినట్లు వైద్యుడు శివ ప్రసాద్ తెలిపారు. పశువులకు వ్యాధి సోకకుండా నిర్వహిస్తున్న ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లిఫ్టోక్ అసిస్టెంట్ సునీల్, వెటర్నరి అసిస్టెంట్లు గణపతి, రాజు, అటెంటర్లు వినోద్, బాలాజీ. లాలాజీ, నవీన్, ఇమ్రాన్ పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం 19 మార్చి,2024

# జిల్లాలో లోక్ సభ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేయాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 18 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

లోక్‌సభ ఎన్నికలు-2024 ను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించే కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి నివేదికలను ప్రతి రోజు సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో దివ్యాంగుల ఓటర్లను పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేసుకోవాలని, పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్ ,ర్యాంపు, నీటి సరఫరాతో కూడిన టాయిలెట్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని, నామినేషన్లు స్వీకరించే సమయంలో రిటర్నింగ్ అధికారులకు భద్రత ఏర్పాటు చేయాలని, అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించే సమయంలో నిబంధనలు పాటిస్తూ నామినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించాలని, సరిగ్గా నింపని పక్షంలో సదరు అభ్యర్థులకు వ్రాత పూర్వకంగా సమాచారం అందించాలని అన్నారు. ఖర్చుల పరిశీలకులు, సహాయ పరిశీలకులు, ప్రత్యేక బృందాలు, ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల



విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఎస్.పి. సురేష్ కుమార్, జిల్లా అటవీ అధికారి నీరజ్ టెబ్రివాల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణులతో కలిసి నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలలో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 001-సిర్పూర్ లో 320 పోలింగ్ కేంద్రాలు, 005-ఆసిఫాబాద్ లో 356 పోలింగ్ కేంద్రాలు ఉండగా సహాయక పోలింగ్ కేంద్రాలతో మొత్తంగా 676 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి మంది బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 2 లక్షల 26 వేల 994 మంది పురుషులు, 2 లక్షల 28 వేల 415 మంది మహిళలు, 28 మంది ట్రాన్స్ జెండర్లు, 404 సర్వీస్ ఓటర్లు, 80 సంవత్సరాల వయసు పైబడిన వయవృద్ధులు 5 వేల 556 మంది, 6 వేల 931 మంది దివ్యాంగులు ఉన్నారని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాలో 9 స్టాటిక్ సర్వేయలన్స్ టీంలు, 8 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 9 వీడియో సర్వేయలన్స్ టీంలు, 2 వీడియో పరిశీలన బృందాలు, 8 మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలు, 2 అకౌంటింగ్ బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏప్రిల్ 18న లోక్‌సభ ఎన్నికల సంబంధిత గెజిట్ నోటిఫికేషన్ విడుదల, 25వ తేదీ లోగా నామినేషన్లు దాఖలు, 26న నామినేషన్ల పరిశీలిన, 29న నామినేషన్ల ఉపసంరహణ, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ జరుగుతుందని, జూన్ 6వ తేదీన ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని, అప్పటి వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో సమీకృత కంట్రోల్ రూమ్, జిల్లా గ్రీవెన్స్ కమిటీ, మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికలు-2024 కార్యచరణ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, నిబంధనల మేరకు ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ ఆస్తులు, ప్రైవేట్ స్థలాలలోని వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, ఫోటోలు, వాల్ రైటింగ్స్ ఇతరత్రా తొలగించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేయాలని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలు సమర్పించాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి అదే రోజు అందించే విధంగా ఎం.సి.ఎం.సి. పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు



నియమావళి అమలులో ఉన్నందున అధికారులు ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, స్టాటిస్టికల్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను చెక్‌పోస్టుల వద్ద నియమించి నిఘా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎన్నికల సమయంలో జరిగే ప్రతి అంశాన్ని తప్పనిసరిగా వీడియో రికార్డింగ్ చేయాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఎన్నికల సంబంధిత ఫిర్యాదులపై స్పందించాలని, మద్యం, నగదు, కానుక పంపిణీపై ప్రత్యేక నిఘా ఉంచాలని, రాజకీయ పార్టీలకు సంబంధించి ఖర్చులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో 1950 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై స్పందించాలని తెలిపారు. జిల్లా పరిధిలో 50 వేల రూపాయల కంటే అధికంగా నగదు తరలించినట్లయితే తనిఖీలలో తగిన ఆధారాలు లేనట్లయితే సీజ్ చేయడం జరుగుతుందని, సరైన ఆధారాలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసి జిల్లా గ్రీవెన్ సెల్‌లో సంప్రదించినట్లయితే 24 గంటల్లో సంబంధిత నగదును విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. వీడియో సర్వేయలెన్స్ బృందాలు అనుమతి కలిగిన రాజకీయ పార్టీల సమావేశాలను రికార్డు చేయాలని, సమావేశాల సంబంధిత ఖర్చులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వీడియో చిత్రీకరించే సమయంలో వాయిస్, వీడియో సంబంధిత టైటిల్, తేది, ప్రాంతం, పార్టీ వివరాలు / అభ్యర్థి పేరు పూర్తి స్థాయిలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఎం.సి.ఎం.సి. బృందం పరిధిలో దినపత్రికలు, టి.వి. ఛానళ్ళు, మొబైల్ సందేశాలు, సోషల్ నెట్‌వర్క్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ, వెబ్‌కాస్టింగ్, శాంతిభద్రతల పరిరక్షణ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఖర్చుల పర్యవేక్షణ ఇతర ప్రతి అంశాన్ని నిరంతరం పర్యవేక్షించాలని, జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారుల సమన్వయంతో నివేదికలు సమర్పించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి రాలేని దివ్యాంగులు, వయోవృద్ధుల కొరకు వారు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు.

## అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఉచిత వాహనం ఏర్పాటు



**లోకేశ్వరం,మార్చ్ 18,సూర్య మేజర్ న్యూస్**

సోమవారం నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో లోకేశ్వరం మండలంలోని వివిధ గ్రామాల నుండి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కొరకు ఉచితంగా వాహనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ ఎం.ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు వచ్చే సమయంలో వారు ప్రయాణించే వాహనం ఇబ్బందులకు గురై పరీక్షలకు హాజరు కాలేక పోవడాన్ని గమనించి అలాంటి వారి కొరకు ఉచిత వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉచిత వాహనం ఉదయం 8 గంటల నుండి లోకేశ్వరంలో అందుబాటులో ఉంటుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా 9912267973 నెంబర్ కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వరం వైస్ ఎంపీపీ ఎం.నారాయణ రెడ్డి,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సంటెన్న,ఉపాధ్యాయులు రాజేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతే రాజు కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - సీఎం చిత్రపటానికి నాయకుల పాలాభిషేకం

### - కడెం ప్రాజెక్టు మరమ్మతులకు 3.81 కోట్ల విడుదల

**కడెం,మార్చి 18, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం ప్రాజెక్టు విద్యుత్ మరమ్మత్తుల కోసం 3.81 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చిత్రపటాలకు సోమవారం మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ రైతుల కష్టాలను కన్నీళ్లను తుడిచే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కడెం ప్రాజెక్ట్ మరమ్మత్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 5.46 కోట్లు విడుదల చేసి, మళ్లీ విద్యుత్ మరమ్మత్తుల కోసం 3.81 కోట్లు విడుదల చేయడం చాలా హర్షించదగ్గ విషయమని వారన్నారు. ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రత్యేక చొరవ వల్లే కడెం ప్రాజెక్టు నిధులు మంజూరు అయ్యాయని వారు పేర్కొన్నారు. కడెం ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు మండల రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బరుపటి రమేష్, మాజీ అధ్యక్షులు గొల్ల వెంకటేష్, భూషణ్, ముస్కు రాజు, మాదాస్, రాజేశ్వర్,దుర్గం రాజేష్ , రఫిక్, బబ్లు, తాళ్లపల్లి రమేష్, రెంకల శ్రీనివాస్, కాల్వ, తిరుపతి, తుమ్మల ప్రతాప్, మల్లయ్య, నారాయణ, శేఖర్, సోదని రాజన్న, తదితరులు పాల్గొన్నారు.



## అనుమానిత నగదు లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్




**మంచిర్యాల ప్రతినిధి,మార్చి18, సూర్య మేజర్ న్యూస్ :**

పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని జిల్లాలో గల 3 శాసనసభ నియోజకవర్గాలలో లోక్సభ ఎన్నికలు-2024 జరుగనున్న సందర్భంగా బ్యాంక్ల పరిధిలో జరిగే అనుమానిత నగదు లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, అనధికార, అనుమానిత నగదు లావాదేవీలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ప్రజలను ప్రలోభపెట్టేందుకు వివిధ దశలుగా బ్యాంకుల ద్వారా జరిగే అనుమానిత నగదు లావాదేవీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. బ్యాంక్ పరిధిలో 1 లక్ష రూపాయల కంటే ఎక్కువగా నగదు జమ అయినా, తీసుకున్నా వివరాలను ఎన్నికల ఖర్చుల పరిశీలకులకు అందించాలని,ఒకే ఖాతా నుండి వివిధ ఖాతాలకు నగదు తరలింపు జరిగినట్లయితే వివరాలను పరిశీలించాలని తెలిపారు.నామినేషన్కు ముందే ఖాతా తెరిచేందుకు బ్యాంకులకు వచ్చే పోటీలో నిలబడే అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వాలని,అభ్యర్థుల కుటుంబ సభ్యులు, సంబంధీకులు, అనుచరుల ఖాతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని తెలిపారు. 10 లక్షల రూపాయలకు మించి నగదు జమ అయినా,తీసుకున్నా ఆదాయ పన్ను శాఖ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. అనధికార,అనుమానిత నగదు లావాదేవీల వివరాలను ఎన్నికల సంఘంచే సూచించిన నమూనాలో పొందుపర్చి నివేదిక అందించాలని తెలిపారు. బ్యాంక్ నుండి ఎ.టి.ఎం.,బ్యాంక్ చెస్ట్, వివిధ శాఖలతో పాటు బ్యాంక్లకు సంబంధిత ఇతర ప్రాంతాలకు నగదు తరలించే సమయంలో సంబంధిత వ్యక్తులకు బ్యాంక్ వారిచే జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డు, తరలించే నగదు పూర్తి వివరాలతో ధృవీకరణ పత్రాలు ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి సంబంధించిన ఉత్తర్వులను అన్ని బ్యాంక్లకు అందించడం జరిగిందని,తప్పకుండా పాటించేలా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి,ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్,వివిధ బ్యాంకుల అధికారులు,ఎన్నికల విభాగం అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఎస్ ఎస్ సి పరీక్షలు

**సోన్, మార్చి 18 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని రెండు పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో సోమవారం తెలుగు సబ్జెక్టు మొదటి పేపరు ప్రశాంతంగా ప్రారంభమైంది. సోన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో మొత్తం201 విద్యార్థులు కేటాయించగా, మొత్తం విద్యార్థులు హాజరైనట్లు సి ఎస్ తెలిపారు. అలాగే లెఫ్ట్ పోచంపాడు గురుకుల పాఠశాల కేంద్రంలో మొత్తం ఒక 152 విద్యార్థులు కేటాయించగా, మొత్తం విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. రెండు పరీక్ష కేంద్రాలలో తెలుగు మొదటి పేపర్ ప్రశాంతంగా ముగిసిందని డి ఓ, సి ఎస్ లు తెలిపారు.



## జొన్న పస్కా తిని 35 గొర్రెల మృతి

### ... బాధత కుటుంబాలనుప పరామర్శించిన ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



**లోకేశ్వరం,మార్చ్ 18,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండల కేంద్రంలో గొల్ల పెద్దన్న,గొల్ల రసూల్ కు చెందిన 35 గొర్రెలు రోజువారిలా మేయడానికి వెళ్లి జొన్న పస్క తిని మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న ముధోల్ శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్ బాధిత కుటుంబాల్ని పరామర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గొర్రెల మృతితో జీవనోపాధి పూర్తిగా కోల్పోయిన వారిని ఆదుకొని,వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందేలా చూస్తానని వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,మాజీ సర్పంచ్,ఎంపీటీసీ,సీనియర్ నేతలు, పలు మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్

**లోకేశ్వరం,మార్చ్ 18,సూర్య మేజర్ న్యూస్**




లోకేశ్వరం మండలం వట్టోలి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ వల్ల ఇళ్లు కాలిపోయిన ఎగ్గాం పెద్ద భూమన్న,నడిపి సాయన్న,చిన్న సాయన్న కుటుంబాలను ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణ రావు పటేల్ పరామర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వారికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.అంతేకాకుండా తక్షణ సాయం 11000/- రూపాయలు,150 కిలోల బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్,మాజి ఎంపీపీ భోజరాం పటేల్,వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఓం ప్రకాష్ లడ్డా,కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ చంద్రే,మాజీ పిఏసిఎస్ చైర్మన్ రాంచందర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పండరి గౌడ్,ప్రధాన కార్యదర్శి సోమ సుధీర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు చిన్న రెడ్డి,రవి గ్రామ పెద్దలు నర్సింగ్ రావు,నరేష్,నర్సయ్య,సాయన్న,ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్రన్న,మైనార్టీ అధ్యక్షులు మొగులాన, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షఫీ,బిసి సెల్ అధ్యక్షుడు సోంనాథ్,నాయకులు రాజు రెడ్డి,మొడం నరేష్,సుధాకర్,సుమిత్ రెడ్డి,మహిపాల్,సుధాకర్ రావు,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు పూర్తి

### - లేబర్ కార్డును సద్వినియోగం చేసుకోవాలి

### - సెంటర్ ఇంచార్జ్ : సుదర్శన్

**రామకృష్ణాపూర్, మార్చి 18, సూర్య మేజర్ న్యూస్**

నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సివి రామన్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తరగతులు సోమవారం పూర్తి అయినది, ఈ శిక్షణ కాలంలో



భవన నిర్మాణ కార్మికులకు భవన నిర్మాణానికి ముగ్గు పోయడం సిమెంటు ఇసుక తగినంత కలపడం గోడలు పెట్టడం భవన నిర్మాణం ఎలా బలంగా ఉంటుందో పూర్తి శిక్షణ కార్మికులకు ఇవ్వడం జరిగింది, భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ.. ఈ శిక్షణ మాకు ఎంతో ఉపయోగపడుతుందని మునుముందు శిక్షణ తరగతులు పెంచాలని శిక్షణ కాలంలో కార్మికునికి 300 బదులు 500 రూపాయలు చెల్లించాలని తెలిపారు శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి కల్పించారు ఇల్లు నిర్మాణంలో తెలుసుకోవలసిన అన్ని విషయాలు శిక్షణ తరగతులలో పూర్తిగా నేర్చుకున్నామని కార్మికులు తెలిపారు.

## పారదర్శకంగా సింగరేణి క్వార్టర్ల కేటాయింపు



**మందమర్రి టౌన్, మార్చి 18, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలోని ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు సింగరేణి ఎన్సీడబ్ల్యుఏ ఉద్యోగులకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఏరియా సింగరేణి అధికారులు తెలిపారు. మందమర్రి ఏరియాలోని సిఈఆర్ క్లబ్ లో క్వార్టర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఎస్ఓటు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి, ఐఈడి డివైజిఎం రాజన్న, డివైపిఎం మైత్రేయ బంధు లు మాట్లాడుతూ ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు 45క్వార్టర్ లను ప్రకటించగా, వీటికి 45మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి, సీనియార్టీ ప్రకారం ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ విభాగం సిబ్బంది, ఎస్ అండ్ పిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ బార్ అసోసియేషన్ లో ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ కోర్టు లోని బార్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా సోమవారం రోజున నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 20 వ తేదీ వరకు ఉంటుందని , నామినేషన్ల ఉపసంహరణ ఈ నెల 22 వ తేదీ రోజున అని , మార్చి 28 వ తేదీ నాడు ఎన్నికలను నిర్వహించి , అదే రోజు సాయంత్రం 5:00 గంటలకు ఫలితాలను ప్రకటించడం జరుగుతుంది అని ఎన్నికల అధికారులు గౌనె శ్రీనివాస్ , అసిఫ్ ఆలీ, షబ్బీర్ పాషా లు అన్నారు. ఇందులో బార్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్




**మంచిర్యాల,మార్చి18, సూర్య మేజర్ న్యూస్ :**
లోక్సభ ఎన్నికలు-2024లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని జిల్లాలో 3 శాసనసభ నియోజకవర్గాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ఎ.సి.పి. ప్రకాష్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్లతో కలిసి అబ్కారీ, బ్యాంక్, ఆదాయ పన్ను, రవాణా, రాష్ట్ర,కేంద్ర జి.ఎస్.టి. శాఖల అధికారులతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నగదు, మద్యం, కానుకల తరలింపు, నిఘా ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోకసభ ఎన్నికల నేపథ్యంలో ప్రజలను ప్రలోభపెట్టే అంశాలైన నగదు, మద్యం, కానుకల రవాణాను అరికట్టేందుకు చెక్పోస్టుల ఏర్పాట్లుతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్, వీడియో సర్వేయలెన్స్ బృందాల సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా పరిధిలో 50 వేల రూపాయల కంటే అధికంగా నగదు తరలించినట్లయితే తనిఖీలలో తగిన ఆధారాలు లేనట్లయితే సీజ్ చేయడం జరుగుతుందని, సరైన ఆధారాలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసి జిల్లా గ్రీవెన్ సెల్లో సంప్రదించినట్లయితే 24 గంటల్లో సంబంధిత నగదును విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. 10 లక్షల రూపాయలకు మించి నగదు తరలించినట్లయితే ఆదాయ పన్ను శాఖ అధికారులు సీజ్ చేయాలని, సి-విజిల్ ద్వారా ఫిర్యాదులు అందిన 100 నిమిషాలలోపు పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తనిఖీ సమయంలో పోలీసు శాఖ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్, వీడియో సర్వేయలెన్స్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర జి.ఎస్.టి. శాఖ అధికారులు జిల్లా సరిహద్దులు, జిల్లా పరిధిలో తనిఖీ ప్రాంతాలు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు, మద్యం, కానుకలను తరలించినట్లయితే అట్టి వాహనాలను సీజ్ చేయాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు తనిఖీలలో భాగంగా వివిధ ప్రాంతాలకు వెళ్ళేందుకు అవసరమైన వాహనాలను రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడంతో పాటు జిల్లాలో వాహన తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. అబ్కారీ, మద్యనిషేధ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మద్యం దుకాణాలలో మద్యం నిల్వలను తనిఖీ చేయాలని, బెల్లపుల నిర్వహణను పూర్తి నియంత్రించాలని, సరైన ఆధారాలు లేకుండా తనిఖీలలో లభించిన మద్యం నిల్వలను జిల్లా ట్రెజరీ శాఖ అధికారులకు పూర్తి వివరాలతో అప్పగించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించి నగదు లావాదేవీల విషయంలో ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే సంబంధిత బ్యాంకర్ల సమన్వయంతో భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అబ్కారీ, మద్యనిషేధ శాఖ అధికారి నందగోపాల్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా రవాణా శాఖ అధికారి సంతోష్కుమార్, ఆదాయ పన్ను, రాష్ట్ర, కేంద్ర జి.ఎస్.టి. శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 18 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**
లోక్ సభ ఎన్నికలలో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో జరిగే ఎన్నికల దృష్ట్యా స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లాలోని ఆసిఫాబాద్ లో గల స్ట్రాంగ్ రూమ్ వద్ద నిర్వహిస్తున్న బందోబస్తు




ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, తహసిల్దార్ శ్రీనివాస్ దేశ్ పాండే లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేయడం జరుగుతుందని, ఎన్నికల దృష్ట్యా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, సి. సి. కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండాలని, పోలీస్ అధికారుల సమన్వయంతో గట్టి బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా పట్టివేత

**చింతలమానేపల్లి,మార్చి18, సూర్య మేజర్ న్యూస్ :**
మండల కేంద్రంలోని హేటిగూడ కు చెందిన లోడేల్లి శ్రీనివాస్ అక్రమంగా గుడుంబా విక్రయాలు జరుపుతున్నారన్న ముందస్తు సమాచారంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించగా 4 లీటర్ల గుడుంబా దొరకగా జప్తు చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. కాగా మండలంలో గుడుంబా ఎవరు తయారు చేసిన, విక్రయించిన చట్టరీత్య చర్యలు తప్పవని సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

## కుబీర్ బస్టాండ్ లోని మరుగుదొడ్డిని సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం

**కుబీర్,మార్చ్ 18,సూర్య మేజర్ న్యూస్**
కుబీర్ మండల కేంద్రంలోని బస్టాండ్లో ఉన్న మరుగుదొడ్డిని బాగు చేసి మహిళా ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని కోరుతూ కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరి భైంసా ఆర్టీసీ డిపో మేనేజర్ అమృతకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుబీర్ బస్టాండ్లో ఉన్న మూత్రశాలలకు తాళాలు వేసి



నిరుపయోగంగా ఉంచడం వల్ల మహిళ ప్రయాణికులు మూత్రశాలలకు వెళ్లలేక నానా ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి మూత్రశాలలను బాగు చేయాలని ఆయన భైంసా డిపో మేనేజర్ ను కోరారు. అనంతరం డిపో మేనేజర్ అమృత మాట్లాడుతూ అతి త్వరలోనే టెండర్ను ప్రకటించి కుబీర్ బస్టాండ్ లో ఉన్న మూత్రశాలలను వాడుకలోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

## సైనిక్ విద్యార్థికి ఘన సన్మానం



**ముధోల్,18మార్చ్,సూర్య, మేజర్ న్యూస్**
ఇటీవల ఆల్ ఇండియా సైనిక్ ఎంట్రన్స్లో అక్షర పాఠశాల విద్యార్థి జరి కోట్ అన్వేష్ అత్యుత్తమ ప్రతిభ ను కనబరిచి ర్యాంకును సాధించాడు. దీంతో సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లోని అక్షర పాఠశాలలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చాత రాజు దుర్గాప్రసాద్, పాత్రికే యులు ఘనంగా శాలువాతో సన్మానిం చి మిఠాయిలను తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ముధోల్ అక్షర పాఠశాల నుండి ఆల్ ఇండియా సైనిక్ ఎంట్రన్స్ లో ప్రతిభను కనబరిచి ఎంపిక కావడం ఎంతో అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మురళి గౌడ్, తిరుపతి గౌడ్, మల్లేష్, పవన్, నాగేష్, అక్షర పాఠశాల డైరెక్టర్ జరి కోట్ సుభాష్, ఉపాధ్యా యులు మధు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో గొర్రెల మృతి



**ముధోల్, మార్చ్18,సూర్య, మేజర్ న్యూస్**
మండల కేంద్రమైన ముధోల్ లో కుక్కు ల దాడిలో కోలేకర్ లక్ష్మణ్ కు చెందిన ఏడు గొర్రెలు మృతి చెందాయి. తన పాక లో కట్టిన గొర్రెలపై రాత్రి సమ యంలో కుక్కలు దాడి చేయడంతో మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఇటీ వల గ్రామంలో పిచ్చి కుక్క లు చిన్నా రులతోపాటు గ్రామస్తులపై దాడి చేసి గాయపరిచాయి. గొర్రెల విలువ దాదా పు 80 వేల వరకు ఉంటుందని బాధి తుడు తెలిపారు. ప్రభుత్వపరంగా త నను ఆదుకోవాలని గొర్రెల యజమాని లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు.

### వాహనాల తనిఖీలో రూ.1.90 లక్షల నగదు సీజ్

**వాంకిడి, మార్చి 18,సూర్య మేజర్ న్యూస్,**
పార్లమెంటు ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండలంలోని నాలుగు వరుసల జాతీయ రహదారి పై గల టోల్ ప్లాజా వద్ద సోమవారం నిర్వహించిన వాహనాల తనిఖీలో రూ. 1,89400 నగదు పట్టుబడినట్లు ఎస్సై సాగర్ తెలిపారు. వాంకిడి నుంచి ఆసిఫాబాద్ వైపు వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని తనిఖీ చేయగా రూ. 1,11,000 నగదు, మరో ద్విచక్ర వాహనంలో రూ. 78,400 పట్టుబడినట్లు తెలిపారు. నదడుకు సంబంధించి ఎలాంటి ఆధారిత పత్రాలు లేని కారణంగా సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తుంది

## - ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి






**నస్పూర్, మార్చి 18, సూర్య మేజర్ న్యూస్:** ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తుందని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రెస్ అకాడమీ చైర్మన్గా ఎన్నికై తొలిసారిగా మంచిర్యాల జిల్లాకు వచ్చిన ఆయనను నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సభ్యులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజల్లో పత్రికా రంగంపై ఉన్న విశ్వాసం ఇప్పుడు లేదని, మన రంగంపై గౌరవాన్ని పెంపొందించుకునేందుకు ప్రతి ఒక్క జర్నలిస్టు కృషి చేయాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారని అర్హత కలిగిన ప్రతి ఒక్క జర్నలిస్టుకి ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో వృత్తిపరంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తీర్చేందుకు ప్రెస్ అకాడమీ కృషి చేస్తుందని తెలిపారు. ఎన్నికల అనంతరం అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు దేగ సత్యం, ప్రధాన కార్యదర్శి పింగిళి సంపత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రూపురెడ్డి ప్రకాష్ రెడ్డి, కోశాధికారి వంశీ, ఉపాధ్యక్షులు మద్దెల సంజీవ్, సురేష్ చౌదరి, వెంకటేష్, సాక్షి రాజు, సబ్బని భాస్కర్,మిట్టపెల్లి మధు, బద్రి శివప్రసాద్, నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భూపతి రవి, ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రాజేశం, కోశాధికారి నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు క్యాతం రాజేష్, రాజ్ కుమార్, వైద్య శ్రీనివాస్, మల్లేష్,రాజ్ కుమార్, కోడం రవి కుమార్, రాములు, కొండ శ్రీనివాస్, నర్సయ్య, సమ్మయ్య, ప్రవీణ్, మంచిర్యాల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మద్దుల మనోహర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

### పదవ తరగతి పరీక్షా కేంద్రాలను

## తనిఖీ చేసిన సీఐ శశిధర్ రెడ్డి



**మందమర్రి టౌన్, మార్చి 18, సూర్య మేజర్ న్యూస్.** మందమర్రి పట్టణంలోని పదో తరగతి వ్రాత పరీక్షా కేంద్రాలైన ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కార్మెల్, సింగరేణి ఉన్నత పాఠశాలలను సోమవారం మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్ లు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకునీ, పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పదవ తరగతి వ్రాత పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా కలగకుండా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, మాస్ కాపీయింగ్ మాల్ ప్రాక్టీస్ వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉందని, సజావుగా పరీక్షలు జరిగేలా విద్యార్థుల తల్లి దండ్రులు, పట్టణ ప్రజలు సహకారం అందించాల్సిందిగా కోరారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### - తహసీల్దార్ రాఘవేంద్ర రావు.

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ప్రతి అధికారి ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని లక్షెట్టిపేట తహసీల్దార్ రాఘవేంద్ర రావు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని తహసీల్దారు కార్యాలయంలో ఎన్నికల నియమావళి అమలు లోకి వచ్చిన సందర్భంగా మండల స్థాయి అధికారులతో తహశీల్దారు రాఘవేంద్ర రావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. మార్చి 16న ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున 16 నుండి ఎన్నికల నియమావళి అమలు లోకి వచ్చిందన్నారు. ప్రభుత్వ అధికారులు ఎన్నికల కమిషన్ పరిధిలోనే పనిచేయాల్సి ఉంటుందన్నారు. నియమావళి అమలు పరుచ వలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందన్నారు. నియమావళి అమలులోకి వచ్చిన 24 గంటలలోపే ప్రభుత్వ కార్యాలయాలు అన్నిటిలో ఏ నాయకుల ఫోటోలు ప్రభుత్వానికి సంబంధించిన పోస్టర్ లు కానీ ఉండకూడదన్నారు. 48 గంటలలో పబ్లిక్ ప్లేసెస్ లో కూడా ఎటువంటి పార్టీ సంబంధిత పోస్టర్లు పార్టీల సామగ్రి ఉండకూడదన్నారు. 72 గంటలలో ప్రైవేట్ ఆస్తుల పైన కూడా ఎటువంటి రాజకీయ పోస్టర్లు, రాతలు ఉండకూడదన్నారు. ఒకవేళ ఉంటే ఇంటి యజమాని అనుమతి తీసుకున్నారా చూడవలసి ఉంటుందన్నారు. ఒక వేళ అనుమతి లేనట్లయితే వెంటనే కేసు నమోదు చేయాలన్నారు. ప్రజలు కూడా ఎవ్వరూ యాభై వేల కంటే ఎక్కువ నగదును తీసుకొని ఎక్కడికి వెళ్ళరాదని, ఒకవేళ వెళ్ళవలసి వస్తే తగు ఆధారాలు చూపెట్టవలిసి ఉంటుందన్నారు. ఎటువంటి ఎన్నికల ప్రచారం కోసం తగు అనుమతులు తీసుకోవాలని కోరారు. మండల ప్రజలు అందరూ సహకరించ వలసిందిగా కోరారు. ఈ సమావేశంలో పోలీస్ శాఖ స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంద్ర కుమార్, మండల అభివృద్ధి అధికారిని శ్రీమతి సరోజ, కమిషనర్ మునిసిపాలిటీ రాజశేఖర్, మండల విద్య అధికారి కె రవీందర్, ట్రాన్స్కో ఇంజనీర్ గణేష్, ఏపియమ్ లక్ష్మి, ఏపివో వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల్ గౌతమి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్స శిబిరం

**రామకృష్ణాపూర్, మార్చి 18, సూర్య మేజర్ న్యూస్:** మార్చి 20వ తారీకు బుధవారం రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్,లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల్ గౌతమి సభ్యులు సంయుక్తంగా ఉచిత నేత్ర చికిత్స శిబిరంనుబీమా గార్డెన్ తిమ్మాపూర్ నందు నిర్వహిస్తున్నారు. కంటి శుక్లాలు ఉన్న వారిని గుర్తించి ఆపరేషన్ అవసరం ఉన్నచో వెంటనే రేకుర్తికి ఉచిత బస్సు సౌకర్యమునకు తీసుకువెళ్లి ఉచిత ఆపరేషన్ చేపిస్తున్నామని అన్నారు. పేషెంట్,అతనితో పాటు వచ్చే ఒక అటెండెంటుకు ఉచిత భోజన వసతి సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. ఆపరేషన్ జరిగిన అనంతరం మరుసటి రోజుతిరుగుప్రయాణం కూడా పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. కావున ఇట్టి సదవకాశాన్ని తిమ్మాపూర్ మంచిర్యాల్, పరిసర ప్రాంతాలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చేవారు తమ వెంట తెల్ల రేషన్ కార్డ్,ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని రాగలరని కోరారు. పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు లయన్ భీమ మల్లేష్ 9110674186,లయన్ సెక్రెటరీ టి.మధుకర్ 8142024242, లయన్ ట్రెజర్ బి ఉదయ్ కిరణ్ 9700942441

## బెల్లంపల్లి రీజియన్ రక్షణ జనరల్ మేనేజర్ గా కె.రఘు కుమార్

**రామకృష్ణాపూర్, మార్చి 18, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి రీజియన్ రక్షణ జనరల్ మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కె.రఘు కుమార్ ఏజీఎంవారిని స్థానిక ఆర్కేపి రెస్క్యూ స్టేషన్ ఆవరణలో గల తన కార్యాలయంలో సింటాస్ మేనేజర్ విజయ్ కుమార్,టింబర్ యార్డ్ ఇంచార్జ్ జక్కారెడ్డి,రెస్క్యూ స్టేషన్ ఇంచార్జ్ఆకుల రామ్మోహన్, రెస్క్యూ బ్రిగేడ్ మెంబర్స్, యాక్టివ్ రెస్క్యూ ట్రేటనడ్ పర్సన్స్ వారిని పుష్పగుచ్ఛం ఇచ్చి సాధారణంగా ఆహ్వానం పలికారు.

## పెద్దపెల్లి ఎంపీ టికెట్ గడ్డం వంశీ కి కేటాయించాలి

**మందమర్రి టౌన్, మార్చి 18, సూర్య మేజర్ న్యూస్.** పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీ ని ప్రకటించాలని మందమర్రి పట్టణ కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఈ సందర్భంగా తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత కాక వెంకట స్వామి, అనంతరం వారి కుటుంబం పేద ప్రజల కోసం, సింగరేణి కార్మికుల కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. నేడు గోదావరి నీరు అందుతుందంటే అది కాక వెంకట్ స్వామి ఘనత వల్లనేనని, అలాగే పెన్షన్ విధానం, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ కి 10 వేల కోట్ల అప్పును మాఫీ చేపించి బీఐఎఫ్ఆర్ నుండి తప్పించారనీ, రోడ్ల విస్తరణకు, అలాగే మందమర్రి పట్టణంలో, పలు గ్రామాల్లో విశాఖ ట్రస్ట్ ద్వారా, బోర్లు వేసి నీటి ఎద్దడి తీర్చారని అట్టి ఘనత మన చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి దని, అలాంటి కుటుంబం నుంచి రాజకీయంలో చేరి నిస్వార్థంగా ప్రతి ఒక్కరికి సేవ చేయాలనే తపనతో ముందుకు సాగుతున్న కాక మనవడు, వెంకట స్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ కు ఎంపి టికెట్ కేటాయించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపి అభ్యర్థిగా గడ్డం వంశీ ని ప్రకటించాలని మందమరి పట్టణ కాంగ్రెస్ తరపున కోరామని తిరుమల్ రెడ్డి తెలిపారు.

